# పంటను కాపాడేందుకు రైతన్నల అరిగోస



**భువనగిరి-నవభూమి,:** ఎండిన చెరువులు.. వట్టిపోయిన బోర్లు, బావుల మధ్య నీటి వసతి లేక ఎండిన పంటలు పోగా.. మిగిలిన కొద్దిమొత్తాన్ని అయినా కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చేతికొచ్చే అరకొర ధాన్యమైనా సర్కారు సరిగ్గా కొంటుందా, లేదా? అన్నది సందేహంగా మారింది. గతేడాది మాదిరి రైతులను గాలికి వదిలేస్తే మరింత నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.పదేండ్లపాటు సుభిక్షంగా ఉన్న జిల్లా రైతాంగానికి ప్రస్తుతం అరిగోస తప్పడం లేదు. జిల్లాలో ఎన్నడూలేని విధంగా 10 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గిపోయాయి. దాంతో బోర్లు, బావులు సైతం వట్టిపోతున్నాయి. ఎండలు మండుతుండడంతో పొట్ట దశకు వచ్చిన వరి పైర్లు కండ్ల ముందే ఎండిపోతున్నాయి. జిల్లాలోని అనేక మండలాల్లో ఇప్పటికే వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అనేక చోట్ల రైతులు పొలాల్లో పశువులను మేపుతున్న దుస్థితి నెలకొంది. అక్కడక్కడా ఫర్వాలేదు అన్నట్టు ఉన్న పంటలకు మరో రెండు నెలలు కాపాడుకోవాల్సి ఉండగా, కొందరు రైతులు ట్యాంకర్లతో నీళ్లు తెచ్చి పోస్తున్నారు. ఇలా ఎన్నో తంటాలు పడుతూ పంటను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.సన్నాల సాగుకు రైతులు దూరంయాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లావ్యాప్తంగా 3.19 లక్షల ఎకరాల్లో సాగు ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో 2.98లక్షల ఎకరాల్లో వరి, మిగతా పంటలన్నీ కలిపి 21,320 ఎకరాలు సాగు చేసే అవకాశం ఉందని భావించింది. కాగా, 2.80లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. 8లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇవి మొత్తం దొడ్డు వడ్లేనని తెలుస్తున్నది. వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం ఈసారి జిల్లాలో రైతులు సన్నాలు సాగు చేయలేదు. గత సీజన్‌లో సన్న ధాన్యం వేస్తే 500 బోనస్ వస్తుందని కొంతమంది రైతులు సాగు చేసి సర్కారుకు అప్పగించారు. అందుకు సంబంధించిన బోనస్ డబ్బులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందలేదు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు సన్న వడ్లు సాగు చేయడానికి ముందుకు రాలేదు. ఇక దిగుబడిలోనూ ప్రభుత్వం 4.5లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోళ్లు జరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మిల్లులు, ప్రైవేట్‌లో అమ్మకాలు, సొంత అవసరాలకు 3.5లక్షల మెట్రిక్ టన్నులు పోగా, మిగతాది కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నారు. జిల్లాలో 51 మిల్లులు ఉండగా, 10 రా, 41 బాయిల్డ్ మిల్లులు ఉన్నాయి. 1.12 కోట్ల గన్నీ బ్యాగులు అవసరంజిల్లాలో మరికొద్ది రోజుల్లో కోతలు షురూ కానున్నాయి. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. మొత్తం 372 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వాటిల్లో ఐకేపీ, పీఏసీఎస్‌లు, ఇతర కేంద్రాలు ఉంటాయి. ఇప్పటికే సిబ్బందికి ఒక దఫా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. త్వరలో మరోసారి ట్రైనింగ్ ఇవ్వనున్నారు. ధాన్యానికి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర దకాలంటే పలు సూచనలు పాటించాలని అధికారులు చెబుతున్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,320, కామన్ గ్రేడ్ రకానికి రూ.2,300 మద్దతు ధర కల్పించనున్నారు. జిల్లాలో మొత్తం 1.12 కోట్ల గన్నీ బ్యాగులు అవసరం కానున్నాయి. ప్రస్తుతం 80లక్షల బ్యాగులు అందుబాటులో ఉండగా, మిగతా వాటికి ఇండెంట్ పెట్టారు. జిల్లాలో 4వేల టార్పాలిన్లు ఉండగా, 11 వేలకు ఇండెంట్ పెట్టారు. ఇవి త్వరలోనే జిల్లాకు చేరుతాయని అధికారులు చెప్తున్నారు. తూకం వేసే పరికరాలు, తేమ నిర్ధారించే మీటర్లు సిద్ధంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.గత యాసంగిలో అనేక సమస్యలుకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రారంభంలోనే 2024లో యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లు మొదలయ్యాయి. గతేడాది జిల్లాలో మాత్రం వడ్ల సేకరణలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందనే ఆరోపణలున్నాయి. లారీలు, హమాలీల కొరత, తడిసిన ధాన్యం తదితర కారణాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ధాన్యం కొనడంలో జాప్యం జరుగడంతో పెద్దఎత్తున ఆందోళనలకు దిగారు. రోడ్లపై ట్రాక్టర్లను అడ్డంగా పెట్టి రాస్తారోకోలు చేశారు. కలెక్టరేట్ ఎదుట, జాతీయ రహదారులపై వడ్లు పోసి నిరసన తెలిపారు. చేసేది లేక ప్రైవేట్‌లో అగ్గువ ధరకు అమ్ముకుని నష్టాల పాలైన వారూ ఉన్నారు. తడిసిన ధాన్యాన్ని అడ్డికి పావుశెరు లెక్క అప్పగించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఈసారైనా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం



నవభూమి
నల్లగొండ
అనుబంధం
07 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

# అడుగంటిన భూగర్భజలంతో వట్టిపోయిన బోర్లు



**చందంపేట-నవభూమి,:** వేసవికి ముందే భూగర్భ జలాలు అడుగంటడంతో పల్లికాయ సాగు చేసిన రైతుల కష్టం మట్టిపాలు అవుతున్నది. కలిసి వస్తుందనుకున్న పంట బోరు బావుల్లో నీళ్లు ఇంకిపోయిన కారణంగా కండ్ల ముందే ఎండిపోతుండడంతో రైతులు తల్లడిల్లుతున్నారు. చందంపేట మండలంలో రైతులు పత్తి తర్వాత అధికంగా పల్లికాయ(పల్లీ) సాగు చేస్తారు. ఏటా లాభాలు తెచ్చిపెడుతున్న పంట ఈ సారి రైతులను నిండా ముంచుతున్నది. భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు వట్టిపోయి చేలకు నీళ్లు అందం లేదు. దాంతో మొక్కలు వాడుబడుతున్నాయి. గింజ సరిగ్గా పోసుకోవడం లేదు. పెట్టిన పెట్టుబడి కూడా వెళ్లే పరిస్థితి లేదని, అప్పులే మీద పడేట్టు ఉన్నాయని రైతులు వాపోతున్నారు.చందంపేట మండలంలో గతంతో పోల్చితే పల్లికాయ సాగు తగ్గింది. గతంలో సుమారు 16,680 ఎకరాల్లో సాగు చేయగా, ఈసారి 12,456 ఎకరాల్లో వేశారు. మిగతా విస్తీర్ణంలో రైతులు వరి సాగు చేశారు. ప్రస్తుతం భూగర్భ జలాలు ఇంకిపోవడంతో మొక్కలు నీళ్లు సరిపోవడం లేదు. ఒక మొక్కకు 20 నుంచి 30 కాయలు కాయల్సి ఉండగా, 5 నుంచి 10 లోపు మాత్రమే ఉంటున్నాయి. దాంతో దిగుబడి విపరీతంగా తగ్గిపోతున్నది. రైతులు ఒక ఎకరా సాగుకు రూ.30వేల వరకు ఖర్చు చేశారు. ప్రస్తుతం మార్కెట్లో క్వింటా పల్లికాయ రూ.6వేల నుంచి రూ.6,500 మాత్రమే ధర పలుకుతున్నది. ప్రభుత్వ పరంగా కొనుగోళ్లు లేకపోవడంతో మద్దతు ధర మాటే లేకపోతున్నది. దాంతో దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది.కాగా, విత్తనాల కోసమే క్వింటాకు రూ.12వేల నుంచి రూ.13వేల వరకు చెల్లించాల్సి వచ్చిందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని ప్రాధేయపడుతున్నారు. పెట్టుబడి కూడా వెళ్లేట్లు లేదు నాకున్న ఆరెకరాల్లో పల్లికాయ సాగు చేసిన. మొత్తం పెట్టుబడి లక్షా పాతిక వేలు వచ్చింది. పంటకు నీళ్లు లేకపోవడం, ఎండలు ముదరడంతోని దిగుబడి సరిగ్గా లేదు. కాని నాకు పెట్టుబడి కూడా వస్తదో రాదో అని అనుమానంగా ఉంది. ఆరెకరాల మీద 20 క్వింటాళ్ల పల్లికాయ అయినా వస్తదా, లేదా అన్నట్టు ఉంది. లాభం మాట దేవుడెరుగు.. మా కష్టానికి కూడా ఫలితం దక్కదు. పల్లికాయ తీసుకుంటే కూలీ ఖర్చులు పోనూ అంతగా మిగిలేదేమీ ఉండదు.కౌలుపోనూ కష్టం వృథా మా తండాలో 16 ఎకరాలు కౌలుకు తీసుకొని పల్లికాయ సాగు చేశాను. ఏటా వంద క్వింటాళ్లకుపైగా దిగుబడి వచ్చేది. ఈసారి భగర్భ జలాలు అడుగంటడంతో చేనుకు నీళ్లు అందించడం కష్టమైంది. ఇప్పుడు 60 క్వింటాళ్ల దిగుబడి రావడం కూడా కష్టమే. కౌలుకు భూమి ఇచ్చిన రైతులకే 2లక్షల రూపాయలు కట్టాలి. ఇంక మా కష్టం మట్టిలో పోసినట్టే.



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నవోదయ విద్యాలయానికి స్థల పరిశీలన

# రైతులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

## రైతు సంఘం నేతలు





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 6:** రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, రైతు సంఘం నాయకులు ఎర్రబోతు పద్మ కోరారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ శాఖ నుండి మండలం, జిల్లా, రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. రైతులందరు సంఘంలో సభ్యత్వం చేరి రైతు సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద ప్రజా పోరాటాలు చేయాలని వారు అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు రైతు భరోసా కూడా అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక పైన భేషరతుగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు అన్నారు. వరి సాగు ఈసారి రైతులకు రబీ పంట ఆశాజనకంగా లేదని రైతులను నష్టపోయే పరిస్థితి ఉందని రైతులకు పంట బీమా సౌకర్యం ఉన్నట్లయితే కొంత రైతులకు కలసి వచ్చేదని వారన్నారు. కార్యక్రమంలో రైతులు కట్ట మాధవరెడ్డి, బంటు గురవయ్య, కాకాని ద్దులు కన్నెకంటి శ్రీనివాసు, కన్నకంటి రామాచారి, గువ్వల వెంకటయ్య, గువ్వల మట్టయ్య పాల్గొన్నారు.

# నల్లగొండ ప్రభుత్వ దవాఖానలో మూడేండ్ల బాలుడు కిడ్నాప్..

**నీలగిరి–నవభూమి:** నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో మూడేండ్ల బాలుడు కిడ్నాప్ కలకలం సృష్టిస్తున్నది. హాస్పిటల్ ఆవరణలో ఆడుకుంటున్న అబు అనే మూడేండ్ల బాబును గుర్తు తెలియని వ్యక్తి ఎత్తుకెళ్లాడు. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. మంగళవారం సాయంత్రం దవాఖాన ఆవరణలో వెతికిన బాలుడి తల్లిదండ్రులు ఆచూకీ దొరకకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడిని ఒక వ్యక్తి మాయమాటలు చెబుతూ ఫోన్లో మాట్లాడిస్తూ తీసుకెళ్తున్నట్టుగా హాస్పిటల్ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు రికార్డుల్లో నమోదైంది. హాస్పిటల్ నుంచి బాలుడిని రైల్వే స్టేషన్ వైపు తీసుకెళ్లినట్టు గుర్తించారు. అయితే సీసీ కెమెరాల్లో దుండగుడు అక్కడికి వచ్చినట్టుగా ఎక్కడా కనబడలేదు. దీంతో బస్టాండ్ ఆవరణలో వెతికినా కూడా ఎక్కడ కూడా సీసీ కెమెరాల్లో బాలుడిని తీసుకెళ్తున్న ఫుటేజ్ లభ్యం కాలేదు. దీంతో బాలుడిని నల్లగొండ పట్టణంలోనే ఎక్కడో చోట దాచినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈనేపథ్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడిన పోలీసులు దుండగుడి కోసం గాలిస్తున్నారు. కాగా, గత మూడేండ్లుగా బాధిత కుటుంబం శహమున్నిసాబేగం, అహ్మద్ దంపతులు తమ కొడుకు అబూతో కలసి దవాఖాన ఆవరణలోనే జీవనం సాగిస్తున్నప్పటికీ అక్కడి సిబ్బంది వారిని గుర్తించకపోవడం గమనార్హం.



# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నవోదయ విద్యాలయానికి స్థల పరిశీలన





**గరిడేపల్లి–నవభూమి** :గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ ప్రాంతాన్ని, నవోదయ విద్యాలయం కొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్. గురువారం మధ్యాహ్నం 1:00 నుండి 3 గంటల వరకు మండుటెండలో రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ గడ్డిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 57ను పరిశీలించారు. అన్ని హంగులతో ప్రభుత్వం 20 ఎకరాలలో నూతనంగా నిర్మించ దాల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని టెండరు ప్రక్రియ, నవోదయ విద్యాలయం కొరకు 30 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ తేజస్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రేషన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు అనుకూల వాతావరణం తదితరాంశాలను పరిశీలించారు. టిడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ అధికారి రమేష్ ను సమగ్ర వివరాలతో నివేదిక పంపాలని రెసిడెన్షియల్ స్కూలుకు మంచి రహదారి నిర్మాణానికి వివరాలు పంపాలని, ఈఈ రమేష్ కు తెలిపారు నవోదయ విద్యాలయానికి 30 ఎకరాల స్థల సేకరణ పనులు జరుగుతున్నావని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు టెండర్ పక్రియలో ఉన్నావని రెసిడెన్షియల్ స్కూలుకు గడ్డిపల్లి నుండి పొలాల మధ్యలో ఉన్న రోడ్డును అలాగే చిన్న గార కుంట తండా నుండి ఉన్న రోడ్డుని కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత, సర్వేయర్ భాస్కర్, రాంబాబు,అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణం

- కళ్యాణానికి హాజరైన సినీనటి అంజలి, కమెడియన్ శ్రీనివాస్ రెడ్డి
- కళ్యాణాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు
- సినీనటి అంజలి సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ దంపతులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 06** :మండలంలోని కనుముక్కుల గ్రామంలోని గల శ్రీ శ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం గురువారం వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ముత్యాల తలంబ్రాలతో స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించగా. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినిమా హీరోయిన్ నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డితో హాజరై కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కోట పుష్పలత మల్లారెడ్డి దంపతులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత ,పి ఎస్ ఎస్ చైర్మన్ కాందాడి భూపాల్ రెడ్డి ,డిటి బాలమణి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. సినీనటి అంజలితో సెల్ఫీలు దిగడానికి ప్రజలు ఆసక్తి కనబరచడంతో వారికి ఆమె సహకరించి వారితో సరదాగా సెల్ఫీలు దిగింది. అనంతరం భక్తులందరికీ మహానదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు పాక నరసింహ యాదవ్ ,అధ్యక్షులు కోట అంజిరెడ్డి, గౌరవ సలహాదారు గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు ,నూకల లింగస్వామి యాదవ్ ,సభ్యులు కోట భూపాల్ రెడ్డి ,మట్టిపల్లి ఐలయ్య యాదవ్, మల్కోజు వేణుగోపాలాచారి ,మంచాల నవీన్ ,నెల కంటి లింగస్వామి యాదవ్, చుక్క దిలీప్, కోట సత్తిరెడ్డి, కోట చంద్రారెడ్డి, కట్కూరి వెంకటేష్ ,బోయపల్లి పురుషోత్తం రెడ్డి కోట లత ,చుక్క మంజుల, కర్నాటి భార్గవి, పట్నం పారిజాత,తదితరులు ఉన్నారు.



# జర్నలిస్ట్ రఘు మృతి బాధాకరం..

ఐజేయు జిల్లా అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి



**కోదాడ మార్చ్ 6(నవభూమి ప్రతినిధి)** :జర్నలిస్ట్ రఘు మృతి బాధాకరమని ఐజేయు జిల్లా అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీ లో ఐజేయు ఆధ్వర్యంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన రఘు కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రవటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రఘు కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక స్థాయాన్ని అందజేసి మాట్లాడారు. మీడియా రంగంలో రఘు కనపరిచిన ప్రతిభ ఎనలేనిదని కొనియాడారు. ఆయన మృతికి ఐజేయు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సలిగంటి మురళి,ఆవుల మల్లికార్జున్, పల్లపు శ్రీనివాస్, దామోదర్, అజయ్, వెలిశాల శ్రీనివాస్, కరుణాకర్, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌కు సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని గుర్ యువకుడి ఆత్మహత్య





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 6:-** మిర్యాలగూడలోని రైల్వే స్టేషన్ కు దగ్గర్లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కు దగ్గరలో గురువారం ఉదయం జమాయిల్ చెట్టుకు ఉరి వేసుకొని గంధం అరుణ్ కుమార్ (26) మరణించాడు. దామరచర్లకు చెందిన అరుణ్ కుమార్ దామరచర్లలోని నాగకృష్ణా పెట్రోల్ బంకులో పని చేస్తున్నాడు. ఈ నెల ఒకటి ఉదయం 9 గంటలకు వెళ్లి రెండు రోజులు బంకులో పని చేసి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడని మిర్యాలగూడ రూరల్ పోలీస్ పి. లోకేష్ తెలిపారు. గురువారం ఉదయం చెట్టుకు ఉరి వేసుకున్నాడని అతని తమ్ముడు గంధం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబానికి అప్పగించారు.

## రాష్ట్రంలో తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్



**మిర్యాలగూడ మార్చి 6నవభూమి:-** సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనంలో భాగంగా మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామం లో సర్వే నిర్వహించారు. జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన తప్పు మళ్ళీ ప్రభుత్వం కూడా చేయకుండా యువతకు ఇచ్చినా హామీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద యువతకు అనేక ఆశలు ఉన్నాయని ఆ ఆశలు అడియాశలు చేయకుండా ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సందర్బంగా తెలిపారు. ముఖ్యంగా గ్రూప్ 4 ఇతర గ్రూపులు, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని ఆయన కోరారు. దాదాపు రాష్ట్రంలో 40 లక్షలపై నిరుద్యోగులు ఉన్నారని ఉద్యోగాలన్న ఇవ్వాలని, లేదా ఉపాధి అన్న చూపించాలని, దానికోసం జిల్లాలో స్థానిక పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధి చూపలేని పక్షంలో కనీసం నిరుద్యోగ భృతి అయిన ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా పదివేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం ఖచ్చితంగా నిరుద్యోగ ఆశలు తీరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోట్ల శ్రీనివాస్రెడ్డి, ఆశీర్వాదం, సైదులు, రవి పాల్గొన్నారు.

## కాళేశ్వరం గోదావరి జలాలు అందించాలని తుంగతుర్తి రైతుల నిరసన

**తుంగతురి-నవభూమి** : ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా కాళేశ్వరం గోదావరి జలాలు అందజేసి రైతులను ఆదుకోవాలని తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం కాలువలో బైఠాయించి తమ పంట పొలాలను కాపాడాలని కోరుతూ నినాదాలు చేశారు.హయాంలో పదేళ్లపాటు ప్రతి ఎకరానికి నీరంది పచ్చగా మారాయని, కాంగ్రెస్ హయాంలో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.

### మహిళా దినోత్సవం సందర్భంగా

# మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 6:-**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, అబ్స్టెట్రిక్స్, గైనకాలజీ సొసైటీ సహకారంతో నల్లగొండ జిల్లా టీఎన్జీఎస్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నాగిళ్ల మురళి, కారదర్శి జె.శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఉచిత మెగా ఉమెన్ హెల్త్ క్యాంపు మరియు క్రీడా పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెల్త్ క్యాంపు, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలలో మహిళా ఉద్యోగినులు, పశుసంవర్ధక శాఖ మహిళా ఉద్యోగినులు అధిక సంఖ్య. టిఎన్జిఓస్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.మురళీ, జె.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ, కుటుంబ భాధ్యతలలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని అందరికీ ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో రోజు ఎంతో ఒత్తిడికి గురయ్యే మహిళ ఉద్యోగులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల వలన వారికి కొంత మానసిక ఉల్లాసం కలుగుతుందని పాల్గొన్న మహిళా ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ పారావెట్ ఫోరం అధ్యక్షులు ఎండి.అజీమొద్దీన్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళా అభ్యుదయమే సమాజ అభ్యుదయమన్నారు. విద్య, వైద్య, రవాణా, సాంస్కృతిక, రాజకీయ, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో రాణిస్తున్న మహిళలు శక్తివంతులుగా ఆరోగ్యంగా ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. విలువైన పరీక్షలను, ఉచిత మెగా మహిళా ఆరోగ్య శిబిరం, క్రీడపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినందుకు టీఎన్జీఓస్ అధ్యక్ష కార్యదర్శులకు వైద్యారోగ్య శాఖ బృందానికి, డాక్టర్స్ బృందానికి తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినేరియన్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సుజాత, రాధిక, జ్యోతిలత, శివనాగ మల్లేశ్వరి, నవనీత, కౌసర్ జహాన్, స్వాతి, సమీన, సౌజన్య,రేణుక, అనిత కన్యాకుమారి, ఇందిరా పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాల ఆస్తులు రక్షించాలి

### సబ్ కలెక్టర్ అమిత్ కు విహెచ్పి వినతి




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 6:-** హిందూ దేవాలయాల ఆస్తులను పరిరక్షించాలని కోరుతూ గురువారం స్థానిక సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవాలయ భూములు, భవనాలు అన్యాక్రాంతం అవుతున్నాయాన్నారు. కొంతమంది హౌసింగ్ బోర్డు కాలనీ ఎస్పీ కన్వెన్షన్ వెనుక ప్రభుత్వ భూమిలో మసీదు నిర్మిస్తున్నారన్నారు. శ్రీనివాస్ టాకీస్ పక్కన ప్రభుత్వ భూమి ముస్లింలు ఆక్రమించారని ఆరోపించారు. కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విహెచ్పి విభాగ్ కార్యదర్శి జి.సుధాకర్, సత్సంగ్ ప్రాముఖ్ ఆర్.శ్రీనివాస్, రమేష్, సంపత్, నవతేజ్ లున్నారు.

## టీఎస్ ఐసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల..

**నల్గొండ-నవభూమి** తెలంగాణ వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే టీఎస్ఐసెట్-2025 ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ వచ్చేసింది. ఇవాళ నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, టీఎస్ ఐసెట్ కన్వీనర్, ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవిలు విడుదల చేశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి సహకారంతో నల్గొండ నుండి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే టీఎస్ ఐసెట్ 2025-26 ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 10న ప్రారంభమై మే 3 తో ముగుస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.సంబంధిత అర్హత కలిగిన విద్యార్థులంతా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ డాక్టర్ వై ప్రశాంతి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆకుల రవి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంబీఏ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మిర్యాల రమేష్ కుమార్, డాక్టర్ లక్ష్మీప్రభ ,డాక్టర్ శ్వేత, డాక్టర్ జే.సురేష్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అరుణప్రియ, కామర్స్ విభాగం ప్రొఫెసర్లు సరిత శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణలో కూల్చివేతలు ప్రారంభం

### తామే కూల్చుకుంటామనడంతో ఆపిన అధికారులు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 6:-** కోదాడ - జడ్చర్ల జాతీయ నాలుగు రహదారి నంబర్ 167(ఫోర్ వే) నిర్మాణంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు మున్సిపల్ టౌన్ ప్లానింగ్, జాతీయ రహదారి శాఖ పోలీసు బందోబస్తు గురువారం సాయంత్రం కూల్చివేత పనులు జెసిబితో చేపట్టారు. కొన్ని దుకాణాల ముందు భాగం తొలగించారు. దీంతో స్పందించిన దుకాణదారులు, భవనాల యజమానులు తామే మార్కింగ్ చేసిన మేర భవనాలను తొలగించుకుంటామని పేర్కొనడంతో ఆపి వేశారు. డివైడర్ నుండి ఇరు వైపులా 50 అడుగుల మేర ఉండాలని, మార్కింగ్ చేసిన మేర తొలగించాలని తొలగించాకుంటే తాము తొలగిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఇఇ వెంకన్న, టీపీఎస్ అంజయ్య, ఒన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, జాతీయ రహదారి అధికారులు పాల్గొన్నారు.







